
ఆంధ్రజ్యోతి

బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 38.4, కనిష్ఠం 27.1



కామారెడ్డి
జిల్లా వార్తలు

5


గురువారం 4 ఏప్రిల్ 2024

7న ఆదర్శ పాఠశాలలో ప్రవేశ పరీక్ష

సదాశివనగర్, ఏప్రిల్ 3: మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలలో ఈనెల 7న ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ భానుమతి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు. 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని, 7 నుంచి 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2గంటల నుంచి 4గంటల వరకు పరీక్ష నిర్వహిస్తామని వెల్లడించారు.



- మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయని సర్కారు
- కేంద్రాల్లేక అదునుగా తీసుకుంటున్న దళారులు, ప్రైవేట్ డీలర్లు
- మార్కెట్‌లో అమాంతంగా ధరను తగ్గించేస్తున్న వైనం
- మొన్నటివరకు క్వింటాకు రూ.2200
- మార్కెట్‌లోకి మక్క వస్తున్న కొద్దీ ధర తగ్గిస్తున్న దళారులు
- ప్రస్తుతం రూ.2వేలకు కొనుగోలు చేయడం లేదంటున్న రైతులు
- దిగుబడులు వచ్చినా.. ధరలేక అన్నదాత దిగాలు



కర్షకుల కష్టం
దళారుల పాలు!

కామారెడ్డి,ఏప్రిల్3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మొక్కజొన్న కర్షకుల కష్టం దళారుల పాలవుతోంది. ఈ యాసంగిలో మొక్కజొన్న దిగుబడులు బాగా వచ్చాయని ఆనందంగా మురిసిపోయిన మొక్కజొన్న రైతు పంటను మార్కెట్‌లోకి తీసుకువచ్చే సరికి దళారులు అమాంతంగా ధరను తగ్గించడంతో రైతుల ఆశలు ఆవిరవుతున్నాయి. మొదట్లో క్వింటాకు రూ.2200 వరకు కొనుగోలుచేసిన మక్క ధరను ప్రస్తుతం దళారులు, ప్రైవేట్ వ్యక్తులు రూ.2వేలకు కూడా కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఒక్కసారిగా మక్క మార్కెట్‌లోకి భారీగా వస్తుండడం.. ప్రభుత్వపరంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయకపోవడంతో అదునుచూసి ప్రైవేట్ వ్యక్తులు, దళారులు సిండికేట్‌గా మారి ధరను తగ్గించేశారని మక్క రైతులు ఆవేదనకు గురవుతున్నారు. గత రెండేళ్లుగా మొక్కజొన్నకు బహిరంగ మార్కెట్‌లో మంచి ధర లభిస్తుండడంతో ఈ యాసంగిలో జిల్లాలో వేల ఎకరాలలోనే పంటసాగుచేశారు. ఆశాజనకంగానే దిగుబడులు వస్తుండడంతో ప్రభుత్వపరంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

తూకంలో మోసాలకు పాల్పడుతున్నారు..

• సాయాగౌడ్, రైతు, కుప్రియాల్



ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో ప్రైవేట్ డీలర్లు, దళారులు ధరను తగ్గించి కొనుగోలు చేస్తుండడంతో తీవ్రంగా నష్టపోతున్నాం. రైతుల నుంచి ప్రైవేట్ వ్యక్తులు రూ.2150 వరకు క్వింటా మొక్కజొన్నను కొనుగోలు చేస్తున్నారు. రోజురోజుకు ధర తగ్గిస్తూ తుకాలలో మోసాలకు పాల్పడుతూ రైతులు నిలువున ముంచుతూ దళారులే రాజ్యం ఏలుతున్నారు. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రైతు పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది.

జిల్లాలో వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు

జిల్లాలో వరి తర్వాత ఎక్కువగా ఆరుతడి పంటలైన మొక్కజొన్న, జొన్న,శనగతో పాటు పప్పు దినుసు పంటలను రైతులు సాగు చేస్తుంటారు. జిల్లాలో వానకాలం, యాసంగి సీజన్‌లోను ఈపంటల సాగువైపే రైతులు ఎక్కువగా మొగ్గు చూపుతుంటారు. ఈ యాసంగిలో జిల్లాలో 36 వేల ఎకరాలలో మొక్కజొన్న పంట సాగుచేశారు. నీటి లభ్యత ఎక్కువగాలేని ప్రాంతాలైన సదాశివనగర్, గాంధారి, తాడ్వాయి, రాజంపేట, పిట్లం, మద్నూర్, జుక్కల్, బిచ్కుంద మండలాల్లో ఈ పంట సాగు ఎక్కువగా ఉంది. ఈ ఏడాది దిగుబడులు సైతం ఎక్కువగా వస్తుండడంతో ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలుచేస్తే లాభాసాటిగా ఉంటుందని రైతన్నలు ఆశలు పెట్టుకుంటున్నారు.

60వేల క్వింటాళ్లకు పైగా దిగుబడులు

జిల్లాలో ఈ యాసంగి సీజన్‌లో మొక్కజొన్న 34,515 ఎకరాలలో సాగుచేశారు. పంటల విస్తీర్ణానికి తగ్గట్టుగా వాతావరణం అనుకూలించడంతో దిగుబడులు సైతం ఎక్కువగా ఉన్నట్లు రైతులు చెబుతున్నారు. మొక్కజొన్న ఎకరానికి 35నుంచి 40 క్వింటాళ్ల వరకు దిగుబడులు వస్తాయని వ్యవసాయశాఖతోపాటు రైతులు పేర్కొంటున్నారు. విస్తీర్ణం ప్రకారం 60వేల క్వింటాళ్లలో దిగుబడులు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే రైతులు ఈపంటలను కోసి నూర్పిడి చేసి అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. చాలామంది రైతులు పంటచేన్లలోనే కుప్పలుగా పోసి ఉంచారు. ఓవైపు అకాలవర్షాలు ఎక్కడ కురుస్తాయేన నిఆందోళనతో కొందరు రైతులు మక్కలు మార్కెట్‌లోకి తరలిస్తున్నారు. దీంతో ఆయా మార్కెట్‌యార్డుల్లో మక్కలు పేరుకుపోతున్నాయి.

నకిలీ విత్తనాలతో దిగుబడులపై ప్రభావం

విత్తనాలపై నియంత్రణ లేకపోవడంతో సీడ్స్ వ్యాపారులు ఇష్టారాజ్యంగా రైతులకు అంటగట్టడంతో దిగుబడులు గణనీయంగా తగ్గిపోతున్నాయి. పలు విత్తన కంపెనీలు అందించే కమీషన్లకు ఆశపడుతూ అమ్మకందారులు విచ్చలవిడిగా మార్కెట్‌లోకి వచ్చిన ప్రతివిత్తన బస్తాను అమ్మడానికే మొదటి ప్రాదాన్యత ఇస్తున్నారు. దీంతో నగదు చెల్లించని రైతులు ఉద్దెర అడగడంతో విత్తన అమ్మకం దారులు మరింత మోసాలకు పాల్పడుతూ అమాయక రైతులను ఆసరా చేసుకుని సొమ్ము చేసుకుంటున్నారు. వ్యవసాయాధికారులు చూస్తూ ఊరు కుండడం తప్ప నకిలీ విత్తనాలను ఎక్కడా గుర్తించిన దాఖలాలు ఇంతవరకు లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మొక్క దశనుంచి పెంచుకుంటూ పంటపై ఎన్నో ఆశలు పెంచుకున్న రైతులకు దళారుల ద్వారా అనేక నష్టం సంభవిస్తూనే ఉంటుందని రైతులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు..

• రంజిత్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ అధికారి, కామారెడ్డి

మక్కల కొనుగోళ్లపై ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. మక్కల కొనుగొళ్లకై ప్రభుత్వం ఎద్దైన ఆదేశం ఇస్తే కొనుగోలు చేసేందుకు మార్క్‌ఫెడ్ సిద్దంగా ఉంది.మొక్కజొన్నకు బహిరంగ మార్కెట్‌లో ప్రభుత్వ మద్దతు ధర కంటే ఎక్కువగానే ఉండడంతో రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకురావడం లేదు.

దళారులకు విక్రయిస్తూ నష్టపోతున్న రైతులు

రాష్ట్ర ప్రభుత్వం తరుపున మక్కలు కొనుగొళ్ల కేంద్రాలు ఏర్పాటుచేయకపోవడంతో రైతులు మార్కెట్‌లోని దళారులకు, ప్రైవేట్ వ్యక్తులకు విక్రయిస్తూ తీవ్రంగా నష్టపోతున్నారు. రెండేళ్ల కిందట యాసంగి సీజన్‌లో జిల్లాలో మక్కల కొనుగోళ్ల కోసం రాష్ట్రప్రభుత్వం 100కు పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి మార్క్‌ఫెడ్ ద్వారా మద్దతు ధరకు కొనుగోలుచేసింది. ప్రస్తుతం ప్రభుత్వాలు మొక్కజొన్న క్వింటాల్‌కు మద్దతు ధర రూ.2090 కేటాయించింది. ఈ ఏడాది యాసంగిలో మక్కల కొనుగోళ్లపై మార్క్‌ఫెడ్ సైతం ఎలాంటి యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేయకపోవడం గమనార్హం. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని మార్క్‌ఫెడ్ అధికారులు చెప్పుకొస్తున్నారు. ప్రభుత్వం తరుపున కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో దీనిని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ వ్యాపారులు, దళారులు సిండికేట్ అయి వారు నిర్ణయించిన మేరకే రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. గత 20రోజుల క్రిందట ప్రైవేట్ వ్యక్తులు, దళారులు రైతుల వద్దకే పంటపొలాలకు వెళ్లి క్వింటాకు రూ.2200ల వరకు చెల్లించి కొనుగోలు చేశారని రైతులు చెబుతున్నారు. మార్కెట్‌లోకి మక్కలు చాలా వస్తున్నందున దళారులు ధరను అమాంతంగా తగ్గించేశారని రైతులు ఆవేదన వ్యక్తం చే స్తున్నారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో క్వింటాకు రూ.2వేలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని 20రోజుల వ్యవధిలోనే రూ.200 తగ్గించడం ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. దీనితో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసేలా ఈ యాసంగిలోనూ కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

• గాండ్ల సురేష్, రైతు, ధర్మారావుపేట



రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చెప్పి మాటలకే పరిమితం అయ్యింది. దీంతో దళారులు మా ఊళ్లకు వచ్చి నోటికొచ్చిన ధర ఇస్తామంటూ రాజ్యం ఏలుతున్నారు. వ్యవసాయాధికారులు నకిలీ విత్తనాలపై నిఘా ఏర్పాటుచేయకపోవడంతో వివిధ ప్రైవేట్ విత్తనాల కంపెనీలు ఇచ్చే కమీషన్లకు కక్కుర్తిపడుతూ స్థానిక అమ్మకందారులు నాసిరకం విత్తనాలు అంటగట్టి మా దిగుబడి దెబ్బతీశారు. మమ్మల్ని ఆదుకోవాలి.

నకిలీ విత్తనాలు అంటగట్టిన దుకాణాలపై
చర్యలు తీసుకోండి

• బీర్కూర్ పోలీస్‌స్టేషన్‌లో రైతుల ఫిర్యాదు



బీర్కూర్ పోలీస్‌స్టేషన్లలో ఎస్సైకి ఫిర్యాదు చేస్తున్న రైతులు

బీర్కూర్, ఏప్రిల్ 3: నకిలీ విత్తనాలతో మమ్మల్ని నట్టేట ముంచిన గ్రోమోర్ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందుల విక్రయ దుకాణ సిబ్బందిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బీర్కూర్ రైతులు డిమాండ్ చేశారు. బుధవారం బీర్కూర్‌కు చెందిన వందలాది మంది రైతులు స్థానికపోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. గ్రోమోర్ సిబ్బందిపై ఫిర్యాదుచేశారు. గ్రోమోర్ సిబ్బందిపై పీడీ యాక్ట్ కిందకేసులు నమోదు చేయాలని రైతులు పోలీసులకు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో బీర్కూర్ మండల కేంద్రంలోని గ్రోమోర్ షాపులో సుమారు మూడు వందల మంది రైతులు ఖరీఫ్ సీజన్‌లో ఆర్‌కే మసూరి విత్తనాలు కొనుగోలు చేసి పంటలు పండించారని అన్నారు. 120 రోజుల్లో పంట కోతకు వస్తుందని చెప్పారని, 120 రోజులు గడిచినా పంట కోతకు రాలేదని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. దీనికి తోడు వరి పంట కంకి రూపంలో పొల్లు పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌కే మసూరి పేరిట నకిలీ విత్తనాలు అంటగట్టారని తెలిపారు. సిబ్బందిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు తనకు నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా ఎస్సై రాజశేఖర్ ఈ విషయమై జిల్లా ఎస్పీకి సమాచారం అందించారు. విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని ఎస్సై రైతులకు హామీ ఇచ్చారు.

బాలికలపై ఉపాధ్యాయుడి లైంగిక వేధింపులు


• ఉపాధ్యాయుడి లైంగిక వేధింపులపై షీటీంకు విద్యార్థినుల ఫిర్యాదు

• గుడ్‌టచ్ - బ్యాడ్‌టచ్ అవగాహనతో వెలుగులోకి..

లింగంపేట, ఏప్రిల్3: మండలంలోని ఓ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గల బాలికలను వేధిస్తున్న ఉపాధ్యాయుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం పాఠశాలలో గుడ్ టచ్ - బ్యాడ్ టచ్‌పై షీ టీం సభ్యులు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. గుడ్ టచ్-బ్యాడ్ టచ్‌లోని కొన్ని అంశాలపై పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన కల్పిస్తుండగా.. కొందరు విద్యార్థినులు పాఠశాలలో తెలుగు బోధిస్తున్న ఉపాధ్యాయుడు శ్రీనివాస శర్మ తమను లైంగికంగా వేధిస్తున్నాడని షీటీం సభ్యుల దృష్టికి తెచ్చారు. షీటీం సభ్యులు విషయాన్ని ఉన్నతాధికారులకు సమాచారం అందించగా.. ఎస్సై చైతన్యకుమార్‌రెడ్డిని విచారణ చేపట్టాలని ఆదేశించారు. దీంతో శ్రీనివాస శర్మను పోలీసులు అదుపులోకి తీసుకున్నామని, బాధిత విద్యార్థినుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఉపాధ్యాయుడిపై పోక్సోకేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

రంజాన్ వేళలు

గురువారం	శుక్రవారం
ఇఫ్తార్	సహర్
సా.6.34	ఉ.4.46



రంజాన్ మాసం సహనానికి నిదర్శనం.. సహనానికి ప్రతిఫలం స్వర్గం..



పలు రాజకీయ పార్టీ నాయకులతో మాట్లాడుతున్న కలెక్టర్

కంట్రోల్, బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్ల ర్యాండమైజేషన్ పూర్తి

• కలెక్టర్ జితేష్ వి.పాటిల్

కామారెడ్డిఅర్బన్, ఏప్రిల్ 3: లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి అయిందని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్‌ఐసీ వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎన్నికలకు సంబంధించి కంట్రోల్‌యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్ల ర్యాండమైజేషన్ నిర్వహించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తిచేసి ఎల్లారెడ్డి, కామారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాలలో కేటాయించిన కంట్రోల్‌యూనిట్, బ్యాలెట్‌యూనిట్, వీవీ ప్యాట్‌ల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రమోహన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రభాకర్‌రెడ్డి, నరేందర్, ఖాసీం అలీ, మదన్‌లాల్, శ్రీకాంత్, ఎన్నికల విభాగం అధికారులు అనిల్‌కుమార్, ఇంద్రప్రియదర్శిని, ఉమలత, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

• భిక్కనూరు మండలంలోని ఓ దాబా



- మత్తు మందు చల్లి ఈజీగా దొంగతనాలు
- దూర ప్రాంతాల నుంచి వచ్చే లారీలే వీరి టార్గెట్
- అడ్డుకుంటే కత్తులు, రాడ్లతో దాడులు

ఇటీవల లారీ డోర్ బీడ్‌ను తొలగించి దొంగతనం చేసిన దృశ్యం (ఫైల్)



జాతీయ రహదారిపై
దొంగల ముఠా హల్‌చల్

భిక్కనూరు, ఏప్రిల్3: భిక్కనూరులోని జాతీయ రహదారి వద్ద దొంగలు హల్‌చల్ చేస్తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించే వాహనాలనే టార్గెట్ చేస్తున్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే డ్రైవర్లు విశ్రాంతి కోసం రోడ్డు పక్కన, దాబాల వద్ద నిలిపి నిద్రపోతుండగా అర్ధరాత్రి దాటగానే లారీ డ్రైవర్లు, క్లీనర్‌లపై దుండగులు మత్తుమందు చల్లిలారీలను గుల్ల చేస్తున్న ఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. జిల్లా సరిహద్దు భిక్కనూరు మండలంలోని బస్వాపూర్ నుంచి సదాశివనగర్ మండలంలోని దగ్గి గ్రామం వరకు వరకు 44వ జాతీయ రహదారికి ఇరువైపులా చాలా దాబాలు, లేబైలు, పెట్రోల్ బంక్‌లు ఉన్నాయి. దూరప్రాంతాలకు చెందిన లారీల డ్రైవర్లు తమ వాహనాలను రాత్రి సమయంలో అలసిపోయి దాబాలు, లేబైలు, పెట్రోల్‌బంక్‌ల వద్ద తమ వాహనాలను నిలుపుకుని భోజనాలను చేసి లారీలపైన లేదంటే లారీ లోపల క్యాబిన్‌లో నిద్రిస్తారు. ప్రస్తుతం వేసవీకాలం కావడంతో ఎక్కువగా లారీపైనే నిద్రిస్తుంటారు. ఇదే అదునుగా దొంగలు రెచ్చిపోయి సుదూరప్రాంతాల లారీ డ్రైవర్లను టార్గెట్‌గా చేసుకుని అందినకాడికి దోచుకుంటున్నారు. ఈ వరుస సంఘటనలు ఎక్కువగా భిక్కనూరు మండలంలో చోటుచేసుకుంటున్నారు.

• మత్తుమందు చల్లి ఈజీగా దొంగతనాలు..

లారీ క్యాబిన్‌పైన నిద్రించే డ్రైవర్లను ఎంచుకుని దొంగలు వారిపై మత్తుమందు చల్లి మెలుకువరాకుండా చేస్తున్నారు. అనంతరం లారీ డోర్లకు ఉండే బీడ్‌ను తొలగించి లోనికి చొరబడి లోపల దాచిన డబ్బును, విలువైనా వస్తువులను, సెల్‌ఫోన్లను ఎత్తుకెళ్తున్నారు. లారీలతో పాటుగా జాతీయ రహదారి పక్కన ఉండే లారీలకు సంబంధించిన వస్తువులు లభించే ఇతర రాష్ట్రాల దుకాణాలను సైతం దోచేస్తున్నారు. ఇటీవల భిక్కనూరు సమీపంలోని లారీ వస్తువులు లభించే దుకాణం షెటర్ ఎదుటనే నిద్రించిన దుకాణ యాజమానికి చప్పుడు రాకుండా దొంగలు షెట్టర్‌లోకి చొరబడి భారీగా నగదును ఎత్తుకెళ్లారు. భిక్కనూరు దాబాల వద్ద, పెట్రోల్‌బంక్‌ల వద్ద నిలిపిన చాలా లారీలలో దొంగతనాలు జరిగాయి. దొంగలు లారీ డోర్ల బీడ్‌లను తొలగించే సమయంలోనైనా ఎలాంటి చప్పుడు రావడం లేదని, ఏ చిన్న చప్పుడైనా మెళకువ వచ్చే తమకు లారీని దోచుకుని వెళ్లిన ఉదయం వరకు మెళకువ రాలేదని బాధిత లారీ డ్రైవర్లు ఆశ్చర్యపోతున్నారు. తప్పకుండా దొంగతనాలకు వచ్చినవారు తమపై ఏదో మత్తుమందు చల్లుతున్నారని అనుమానిస్తున్నారు. ఈ బైక్ దొంగతనాలను సైతం వారే చేస్తున్నట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చోరికి గురైనా లారీ డ్రైవర్లు, క్లీనర్ల సెల్‌ఫోన్‌లు సైతం ఒక్కటంటే ఒక్కటి కూడా ఇప్పటి వరకు ట్రెస్ కాలేదు.

• అడ్డుకుంటే కత్తులు, రాడ్లతో దాడులు

దొంగతనాలను వచ్చిన వారిని అడ్డుకునే ప్రయత్నాలుచేస్తే వారిపై కత్తులతో, రాడ్లతో దాడులు చేస్తూ నానా బీభత్సం చేస్తున్నారు. భిక్కనూరు సమీపంలో గత కొన్నిరోజుల క్రితం దాబాసమీపంలో అర్ధరాత్రి వేళలో లారీని నిలుపుకుని దాబాలో భోజనం చేసి లారీపై డ్రైవర్, క్యాబిన్‌లో క్లీనర్ నిద్రపోయారు. క్యాబిన్‌లోపల క్లీనర్‌ను గుర్తించని దొంగలు లారీపైన నిద్రిస్తున్న డ్రైవర్‌పై ఏదో మందు చల్లి క్యాబిన్‌డోర్లను తెరిచేందుకు ప్రయత్నించారు. క్లీనర్‌కు మెళకువ వచ్చి ఎవరని ప్రశ్నిస్తూ డోర్ తీయగా అతడిపై కత్తితో దాడి చేసి పరారైనట్లు సమాచారం. ఈ దాడిలో గాయపడిన డ్రైవర్‌ను నిద్రలోంచి లేపే ప్రయత్నం చేసిన అతడు లేవలేదు. దీంతో దాబావర్కర్ల సహాయంతో ఆసుపత్రికి చేరుకుని చికిత్స తీసుకున్నాడు. ఏదో మందు చల్లడంతో డ్రైవర్ ఉదయం లేకలేక క్లీనర్‌కు ఏమైందో తెలియని పరిస్థితి. లారీలు, రోడ్డుపక్కన దుకాణాల్లో దొంగతనాలు జరిగిన రోజు ఆదాబాల సమీపంలోని గ్రామాల్లో తప్పనిసరిగా బైక్‌లు దొంగతనానికి గురవుతున్నాయి.

దాబాల వద్ద నైట్ విజన్ కెమెరాలు పెడుతున్నాం

• సాయికుమార్, ఎస్సై, భిక్కనూరు

భిక్కనూరు మండలంలోని దాబాల వద్ద నిలిపిన లారీలలో జరుగుతున్న దొంగతనాల నివారణకు ప్రత్యేక నిఘా పెట్టాం. మండలంలోని దాబాల వద్ద నైట్ విజన్ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నాం. ప్రతీరోజు దాబాల వద్ద తమ సిబ్బంది పెట్రోలింగ్ చేయిస్తున్నాం. దాబాల యాజమానులకు సైతం అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. లారీలలో దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలను త్వరలోనే పట్టుకుంటాం.

SHATTERING RECORDS అట్లుంటది మనతోని **నేడే** చూడండి




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00	SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజిగిరి 11.15,2.30,6.15,9.30	గోకుల్ 70ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,10.15,10.25,1.10,3.45,4.10,6.20,8.55,11.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.30,10.30,10.50,1.25,1.40,4.25,7.15,7.30,10.20,10.35
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,1.50,4.50,7.50,10.50
జిఎస్ఎమ్ - మలక్‌పేట 10.00,11.00,2.00,5.00,8.00,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.00,11.00,2.00,5.00,8.00,11.00
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.00,2.00,5.00,8.00,11.00
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.55,4.50,7.45,10.40
సినిమాస్ - బాలానగర్ 10.00,1.00,4.00,7.00,10.00
సినిమాస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
సినీటౌన్ - మియాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.30,1.30,4.30,7.30,10.30

రేపే బ్రహ్మాండమైన విడుదల
అన్ని థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.15	SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,8.00,11.00,11.45,12.45,2.00,2.45,3.45,5.00,7.35,8.00,10.35,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.15,9.35,10.15,12.30,12.50,3.45,4.05,7.00,7.20,10.15,10.35
జిఎస్ఎమ్ - మలక్‌పేట 9.00,9.20,11.45,12.25,12.45,3.10,3.50,4.10,6.35,7.15,7.35,10.40,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.20,10.00,11.40,12.45,1.25,4.10,7.00,7.35,10.30,11.00
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినిమాస్ - బాలానగర్ 9.40,1.00,2.00,4.20,7.40,11.00
సినిమాస్ - చందానగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినీటౌన్ - మియాపూర్ 9.55,1.20,4.05,7.45,11.00

రేపే బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	11.10am
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి	10.55am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	1.15pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	1.15pm
జె.పి.సినిమాస్ - చందానగర్	7.15pm

NTR CINEMAS - 90301 61717

రేపే బ్రహ్మాండమైన విడుదల
From the Director of Dorasani



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00am	తార్నాక - ఐసిబిఎల్ 11.00,2.00,6.00,9.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30am	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.40pm
సత్యం - అమీర్‌పేట్ 4.15pm	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.30	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
పివిఆర్ ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.05,10.05	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
పివిఆర్ ఆర్.కె. - బంజారాహిల్స్ 5.35pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
పివిఆర్ ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15,4.50	ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
పివిఆర్ గలేరియా - పంజాగుట్ట 10.35,8.15	ఏంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am
పివిఆర్ బికాస్ - హైటెక్‌సిటీ 1.55,8.05	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30pm

GLOBAL CINEMAS LLP

ఈనెల 6న బ్రహ్మాండమైన విడుదల
సందీప్ కిషన్, లావణ్య త్రిపాఠి, జాకీష్రాఫ్ నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం




సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి	1.15pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	7.20pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	4.30pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	1.25pm
జె.పి.సినిమాస్ - చందానగర్	7.20pm

SBK FILMS - 9849761038/9652052424

విజయవంతమైన 3వ వారం
వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 6.15pm	మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 6.00pm	11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.20pm	సి.పి.సి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.50pm
పివిఆర్ ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.40pm	మంత్రామాల్ - అత్తాపూర్ 11.05pm
పివిఆర్ ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 7.45pm	సుధా - శాలిబండ 7.55pm
పివిఆర్ గలేరియా - పంజాగుట్ట 4.55pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.10pm
పివిఆర్ పివిఆర్ - ముసారాంబాగ్ 7.55pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.20pm
జిఎస్ఎమ్ - మలక్‌పేట 4.30pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.00pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.45pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.40pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 7.35pm

BHUVANESHWARI PICTURES

ఈనెల 6న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI THEATRES **జగదాంబ 70 ఎంఎం ఎ/సి- ఘట్‌కేసర్**
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70 ఎంఎం - దిల్‌సుఖ్ నగర్ | అంజలి 70 ఎంఎం - సికింద్రాబాద్ | కుమార్ 70 ఎంఎం - కాచిగూడ

MYTHRI MOVIE DISTRIBUTORS LLP
మరియు మీ అభిమాన థియేటర్లలో

మద్యం తాగి వాహనాలు నడపొద్దు

ఖిల్లా, ఏప్రిల్ 3: యువత మద్యం తాగి వాహనాలు నడపరాదని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగనెవార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే జిల్లాలో పోలీస్ కళా బృందాలు ట్రాఫిక్ సిబ్బంది ద్వారా అవగాహన కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. యువతతో పాటు విద్యార్థులకు వివిధ కళాశాలలో ప్రత్యేకంగా ఈ బృందాలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. గత సంవత్సరం కాలంలో జిల్లాలో 767 రోడ్డు ప్రమాదాలు జరుగగా 337 మంది మరణించారన్నారు. ఈ రోడ్డు ప్రమాదాలన్నీ మద్యం తాగడం వల్లనే జరుగుతున్నాయన్నారు. వీటితో పాటు నేరాలు కూడా మద్యం మత్తులో చేస్తున్నారని తెలిపారు. మార్చి నెలలో జిల్లాలో 649 డ్రంకన్‌డ్రైవ్ కేసులు నమోదు చేశామని వీటిలో 267 మందికి 10 నుంచి 14 రోజుల జైలు శిక్ష పడిందని తెలిపారు. యువత మద్యానికి బానిస కాకుండా ఉండాలని ఆయన కోరారు.

బీజేపీ మతతత్వ పార్టీని ఓడించాలి

పెద్దబజార్, ఏప్రిల్ 3:18వ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ మతతత్వ పార్టీని ఓడించాలని హైకోర్టు రిటైర్డ్ న్యాయాధికారి చంద్రకుమార్ పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని మల్లుస్వరాజ్యం భవన్‌లో ద్వితీయ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం మతాలలో చిచ్చుపెడుతూ రాజకీయాలను అస్థిరపరుస్తూ ఓట్ల కోసం దిగజారుడు రాజకీయాలను చేయడం మానుకోవాలని హితవు పలికారు. డాక్టర్ సూరి మాట్లాడుతూ 1976 42వ రాజ్యాంగ సవరణలో పొందుపర్చిన లౌకిక భావాన్ని సోషలిస్ట్ భావాలను భారత రాజ్యాంగం నుంచి తొలగించడమే కాకుండా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన ఈ భారత రాజ్యాంగాన్ని తొలగిస్తామని మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్‌రావు, హుస్సేన్, రామారావు, గైని గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

ఉదయం 6 నుంచి 10 వరకు ఉపాధి పనులు

ధర్పల్లి, ఏప్రిల్ 3: ఉపాధి హామీ పనులను ఉదయం 6 నుంచి 10 గంటల వరకే చేపట్టాలని ఎంపీడీవో బాలకృష్ణ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ వేడి వల్ల వడదెబ్బ సోకే అవకాశం ఉందని ఉదయం 6 నుంచి పనులు ప్రారంభించి 10 వరకు పూర్తి చేయాలన్నారు. పనులు జరిగే చోట ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు, టెంట్లు, ప్రాథమిక చికిత్స కిట్లు ఉంచాలని సూచించారు. ప్రతీ గ్రామంలో 200 మంది కూలీలు తగ్గకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వినోద, టెక్నికల్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి చిన్నారులే రాబోయే రోజులకు మూల స్తంభాలు

బోధన్‌రూరల్,ఏప్రిల్3: చిన్నారుల్లో నిబిడీకృతమైన సృజనాత్మకతను వెలికితీసేందుకు ధారణ పేరుతో సంస్థను ఏర్పాటు చేశామని బోధన్‌కు చెందిన జ్యోతిష్య పండితులు ఉదయ్ శర్మ అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులకు నేటి చిన్నారులే మూలస్తంభాలు కాబట్టి వారిని సమాజంలో సభ్య సమాజాన్ని నిర్మానం చేసే దిశగా తయారు చేయాలని యోచిస్తున్నామన్నారు. మన వేదిక్ సంప్రదాయాలు తెలియని కారణంగా పిల్లలు సెల్‌ఫోన్‌లు, టీవీలు చూస్తూ ప్రాశ్చాత్య సంస్కృతి వైపు దృష్టి సారిస్తున్నారు. పిల్లలకు క్రమశిక్షణ, తెలివిని పెంచడంతో పాటు యోగ, ధ్యానం వంటి అంశాలను సమ్మిలితం చేసి ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందనే విషయంపై అవగాహన కల్పిస్తామన్నారు. లెక్కల్లో ధైర్యం చెదిరిపోకుండా సులభ రీతిలో పరీక్షల్లో విజయాలు సాధించే విధంగా తాము చిన్నారులను తయారు చేసేందుకు ధారణ ద్వారా కృషి చేస్తామన్నారు. వేసవి సెలవుల్లో భాగంగా ఈ నెల 29నుండి జూన్ 2వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తామని ఉదయ్ శర్మ తెలిపారు.

పిల్లలు వయసుకు తగ్గ బరువు ఉండేలా చూడాలి



పిల్లల ఆరోగ్య స్థితిని పరిశీలిస్తున్న దృశ్యం

మోస్రా,ఏప్రిల్3: పిల్లలు వయసుకు తగ్గ బరువు ఉండేలా చూడాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమత పేర్కొన్నారు. బుధవారం మోస్రా మండల కేంద్రంలోని సెక్టార్ అంగన్‌వాడీ కేంద్రంలో 0నుండి 5సంవత్సరాల లోపు పిల్లల పోషణ స్థితిని గుర్తించే పరికరములపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెల పిల్లల ఎత్తు, బరువు చూసి వారి పోషణ స్థితిని గుర్తించాలన్నారు. పిల్లలకు సరైన పోషకాహారం అందించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నుంచే ఓటు వేయొచ్చు

● దివ్యాంగులు వయోవృద్ధులకు మాత్రమే ఈ అవకాశం

డొంకేశ్వర్ ఏప్రిల్ 3: ఓటింగ్ పోలింగ్ కేంద్రాలకు వెళ్ళి ఓటు వేస్తారు కానీ వారు ఇంటి నుంచి ఓటు వేయొచ్చు అందరు కాదండోయ్ పోలింగ్ కేంద్రాలకు వెళ్ళి ఓటేసి స్థితిలో లేనివారు 85ఏళ్ల పైబడ్డ మంచానికి వీల్ చేరుకు పరిమితమైన వారు మాతరమే డొంకేశ్వర్ మండల పరిధిలో 511మంది అందుకు అర్హులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో 85ఏళ్ల పైబడ్డ మంచానికి వీల్ చైర్‌కు పరిమితమైన వారిని ఇంటి నుంచి ఓటు వేసే అవకాశం కల్పిస్తూ ఎన్నికల సంఘం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మండల అధికారులు కార్యచరణను వేగవంతం చేశారు. అర్హులను గుర్తించడంతో పాటు బూత్ లెవల్ అధికారి 12డి ఫారాలు పంపిణీ చేస్తున్నారు. ఈ ఫారం పూర్తి చేసి బూత్ లెవల్ అధికారి తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ స్వీకరణ గడువు ముగిసేంత వరకు దరఖాస్తులను



మాల్‌పల్లిలో వృద్ధురాలికి ఫారం అందజేస్తున్న బీఎల్‌వో

అందించాలి. అనంతరం ఎన్నికల అధికారి పరిశీలించి ఇంటి నుంచి అవకాశం కల్పిస్తారు.మండలంలో బూత్ లెవల్ అధికారులు అర్హులకు సదరు ఫారం అందజేస్తూ అవగాహన కల్పిస్తున్నారు.

● మండలంలో 19 పోలింగ్ కేంద్రాలు

డొంకేశ్వర్ మండలంలో 19 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. మండలం వ్యాప్తంగా 16116 ఓటర్లు ఉన్నారు. ఇందులో మహిళలు 8982 మంది ఉన్నారు, పురుష ఓటర్లు7134ఉన్నారు. 85ఏళ్ల పైబడిన 161మంది దివ్యాంగులు 350 మంది మొత్తం511మంది ఓటర్లు ఉన్నారు వీరందరికి ఇంటి నుంచి ఓటేసి అవకాశం కల్పించేందుకు సంబంధిత అధికారులు ఫారాలు అంద జేస్తున్నారు.

● సద్వినియోగం చేసుకోవాలి

పోలింగ్ కేంద్రాలకు వెళ్ళి ఓటు హక్కు వినియోగించుకోలేని స్థితిలో ఉన్న 85ఏళ్ల పైబడిన వారు దివ్యాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. అర్హులు ముందుగా 12డిఫారం ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. గ్రామాల్లో బూత్ లెవల్ అధికారులు విస్తృత ప్రచారం చేస్తున్నారు.

మొదటి విడత పూర్తయిన ఈవీఎంల ర్యాండమైజేషన్

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 3:పార్లమెంట్ సాధారణ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ బుధవారం పూర్తి చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు నేతృత్వంలో జిల్లా కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ హాల్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ర్యాండమైజేషన్ పూర్తి చేశారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలకు కేటాయించాల్సి ఉన్న కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వీవీప్యాట్ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ గురించి కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఎలాంటి అనుమానాలకు తావులేకుండా ఈ ప్రక్రియ మొత్తాన్ని ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ర్యాండమైజేషన్ ద్వారా ఖరారైన జాబితాను ప్రతినిధులకు, అసెంబ్లీ రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. ఈ జాబితా ఆధారంగానే జిల్లాలోని ఆర్మూర్, బోధన్, బాల్కొండ, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బాన్సువాడ శాసనసభ నియోజకవర్గాలకు కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వీవీప్యాట్లను కేటాయించడం జరుగుతుందని ఆయా సెగ్మెంట్‌లలోని స్ట్రాంగ్ రూమ్‌లలో కట్టుదిట్టమైన భద్రత నడుమ వాటిని భద్రపరుస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం ఆరు నియోజకవర్గాల పరిధిలో 1550 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 25 శాతం అదనంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు రిజర్వులో ఉంచడం కోసం కేటాయిస్తున్నామన్నారు. 40 శాతం వీవీప్యాట్లను రిజర్వులో ఉంచేలా అదనంగా కేటాయిస్తున్నామన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

ఎన్నికల సంఘం నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ ప్రక్రియ చేపడుతున్నామని ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ ప్రక్రియలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దబజార్: రాబోయే రోజుల్లో విపరీతమైన వేడి గాలులు, వేడి వాతావరణం నెలకొంటున్న తరుణంలో జిల్లా ప్రజలందరూ అప్రమత్తమై వివిధ పనులు చేసేవారు ముఖ్యంగా ఎండలో పనిచేసే సాధారణ ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం.సుదర్శనం తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో గోడప్రతులను ఆవిష్కరించారు.

జిల్లాపై భానుడి ప్రభావం

● 43 డిగ్రీల రికార్డు ఉష్ణోగ్రత నమోదు
● జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 3:జిల్లాపై భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు.గతంలో ఎన్నడులేని విధంగా గరిష్ట ఉష్ణోగ్రతలు జిల్లాలో నమోదవుతున్నాయి. బుధవారం జిల్లాలో 43 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. మరో నాలుగైదు రోజుల పాటు వాతావరణం ఇలాగే ఉండే అవకాశం ఉందని వడగాలులు వీచే అవకాశం ఉన్నం దున ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని వాతావరణ శాఖ అధికారులు తెలుపుతున్నారు. మే, జూన్ నెలలో గతంలో అత్యధిక గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అయ్యేవి కానీ ఏప్రిల్ నెల మొదటి వారంలోనే 43 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పగటి పూట తో పాటు రాత్రిపూట ఉష్ణోగ్రతలు కూడా రికార్డు స్థాయిలో న మోదు అవుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో మాక్లూర్ మండలం లక్మాపూర్‌లో బుధవారం 43 డిగ్రీల గరిష్ట ఉష్ణో గ్రత నమోదైంది. మంచిప్పలో 42.4, వర్ని మండలం జాకోరాలో 42.2, కోటగిరిలో 42.1, ఎడపల్లిలో 41.9, బోధన్ మండలం బెల్లాల్‌లో 41.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. జిల్లాలో 33 ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు బుధవారం నమోదు అయ్యాయి. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. దీంతో ఉదయం 11గంటలకే రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి.

కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో ఆదరణ పెరిగింది

ఇందల్వాయి, ఏప్రిల్ 3: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల్లో విశేష ఆదరణ పెరిగిందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. బుధవారం ఇందల్వాయి మండలంలోని అన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అన్సాన్‌పల్లి గ్రామస్తులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని బీఆర్ఎస్ పాలనలో అవినీతి, అణచివేతలు తప్ప ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాపాలన కొనసాగిస్తున్నామని ఆయన చెప్పారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. రానున్న రోజుల్లో మరికొంత మంది మండలానికి చెందిన ముఖ్య కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు



ఎమ్మెల్యే భూపతిరెడ్డిని సన్మానిస్తున్న అన్సాన్‌పల్లి గ్రామస్తులు

ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందల్వాయి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్‌గౌడ్, అన్సాన్‌పల్లి గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు గోదావరిలో పడి ఒకరి మృతి

రెంజల్,ఏప్రిల్3: మండలంలోని తాడ్‌బిలోలి గ్రామానికి చెందిన నాయక్‌పోడ్ సాయికుమార్(21)అనే వ్యక్తి ప్రమాదవశాత్తు గోదావరి నదిలో పడి మృతి చెందినట్లు ఎస్ఐ సాయన్న తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తాడ్‌బిలోలి గ్రామానికి చెందిన సాయికుమార్ పశువులను కాసేందుకు గ్రామ శివారులో గల గోదావరి నది వద్దకు వెళ్లాడు. మంగళవారం సాయంత్రం వేళ పశువులను ఇంటికి తీసుకువస్తుండగా నది వైపుకు వెళ్లిన గేదెలు నీటిలో మునగగా వాటిని బయటకు తీసేందుకు ప్రయత్నించగా కాలుజారి నీటిలో పడడంతో ఈత రాక మృతి చెందాడు. బుధవారం ఉదయం జాలర్ల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. మృతుడు తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

బోధన్‌రూరల్,ఏప్రిల్3: బోధన్ పట్టణంలోని పాత బస్తీలో గల వంద స్తంభాల ఆలయం వెనుక గల చెట్టుకు షేక్. అబ్దుల్ వహీద్ ఖురేషి అలియాస్ బుడ్డు(25)అనే యువకుడు రెండు రోజుల క్రితం చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని పట్టణ సీఐ వీరయ్య తెలిపారు. బుధవారం ఉదయం స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకుని కుళ్లిన మృతదేహన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించామన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నామన్నారు.

కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

● జిల్లా వ్యవసాయాధికారి వాజీద్ హుస్సేన్

కమ్మర్‌పల్లి, ఏప్రిల్ 3: రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐ ద్వారా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి వాజీద్ హుస్సేన్ అన్నారు. బుధవారం మండలంలోని ఉప్లూర్‌లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. రైతులు దళారులకు వరి ధాన్యాన్ని విక్రయించకుండా ఎఫ్‌సీఐ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని సూచించారు. ఎఫ్‌సీఐ ప్రమాణాలు పాటిస్తూ ప్రభుత్వం ఇచ్చే కనీస మద్దతుధరలను పొందాలన్నారు. అనంతరం మండలంలోని కోనాపూర్ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఎఫ్ఏక్యూ పారామీటర్‌ను ఆయన పరిశీలించారు. ఆయన వెంట భీంగల్ ఏడిఏ మల్లయ్య, ఇన్‌చార్జి ఏవో బి. లావణ్య, సింగిల్ విండో చైర్మన్‌లు రేగుంట దేవేందర్, బడాల రమేష్, డిప్యూటి తహసీల్దార్ భాస్కర్, ఏఈవోలు రమేష్,, సాయిరాం, రైతులు బద్దం రమేష్, సీఈవో శంకర్, రాజు, గ్రామ రైతులుఉన్నారు.

అయోధ్య శ్రీరాముని పాదకులకు ప్రత్యేక పూజలు

మాక్లూర్, ఏప్రిల్3: అయోధ్య శ్రీరాముని పాదుకలు బుధవారం మామిడిపల్లి గ్రామంలో వరసిద్ధి కోదండ రామాలయానికి తీసుకువచ్చారు. అట్టి పాదుకలకు గ్రామానికి చెందిన హన్మాన్ దీక్షపరులు పూజలు నిర్వహించారు. అనంతరం అన్న దానం నిర్వహించి ఇతర గ్రామాలకు అయోధ్య రాముని పాదుకలు పంపారు. ఈ కార్యక్రమంలో గంగోనిసంతోష్‌తో పాటు హన్మాన్‌దీక్షపరులు,భక్తులు పాల్గొన్నారు.

సంక్షేమ పాఠశాలకు బంగారు పతకాలు



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ గోదావరి, ఉపాధ్యాయులు

డిచ్‌పల్లి,ఏప్రిల్ 3: గత నెల29 నుంచి ఏప్రిల్ 1వరకు మహారాష్ట్రంలోని ఔరంగబాద్‌లో జరిగిన జాతీయ సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో రాష్ట్ర జట్టు తరుపున సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సుద్దపల్లికి చెందిన గంగోత్రి, నిషిత, లిఖిత పాల్గొని రాష్ట్ర జట్టును జాతీయ స్థాయిలో ప్రథమ స్థాయిలో నిలిపి బంగారు పతకాలు గెలుపొందారు. క్రీడకారులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ గోదావరి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర జట్టును ప్రథమ స్థానంలో నిలపడంలో గురుకుల పాఠశాల విద్యార్థులు బంగారు పతకాలు సాధించడం గర్వకారమన్నారు. భవిష్యత్తులో మరింత మంది క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనేందుకు ప్రోత్సహిస్తామన్నారు. ఈ సందర్భంగా క్రీడకారులను ప్రిన్సిపల్ గోదావరి, జిల్లా సాఫ్ట్‌బాల్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగామోహన్, వైస్ ప్రిన్సిపల్ దీప్తివాణి, వనిత, నల్లూరి లత, కోచ్ మౌనిక, ఉపాధ్యాయులు ఉన్నారు.

మొరం ట్రాక్టర్ పట్టివేత

నవీపేట,ఏప్రిల్3: మండలంలోని కమలాపూర్ నుండి నవీపేటకు అక్రమంగా తరలిస్తున్న మొరం ట్రాక్టర్‌ను పట్టుకోవడం జరిగిందని తహసీల్దార్ నారాయణ తెలిపారు. బుధవారం ఉదయం కమలాపూర్ శివారు నుండి నవీపేటకు మొరాన్ని తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని మండల రెవెన్యూ కార్యాలయానికి తరలించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అక్రమంగా మొరం తరలిస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్సీ



ఇఫ్తార్ విందులో పాల్గొన్న మహేష్‌కుమార్‌గౌడ్ తదితరులు

నిజామాబాద్ అర్బన్,ఏప్రిల్ 3:నగరంలోని క్లాసిక్ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం సాయంత్రం జిల్లా కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఈసా, ఎజాజ్ అహ్మద్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్‌బిన్ హుందాన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశవేణు, రత్నాకర్, మాజీ మేయర్ ఆకుల సుజాత, శేఖర్‌గౌడ్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ ముస్లింలు పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లీం మైనార్టీలకు ఎప్పుడు అండగా ఉంటుందని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లోనూ మైనార్టీలు కాంగ్రెస్‌కు మద్దతుగా నిలవాలన్నారు.

టీయూ అధ్యాపకుడు అరెస్ట్

డిచ్‌పల్లి, ఏప్రిల్ 3: నిజామాబాద్ జిల్లా తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలోని సౌత్ క్యాంపస్ (భిక్కనూరు)లో పని చేస్తున్న కెమిస్ట్రీ విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాస్‌మత్తుపదార్థాల తయారీ కేసులో బుధవారం హైదరాబాద్‌లో పోలీసులుఅరెస్టు చేశారు. హైదరాబాద్ శివారు లో గల మెడికమ్ ల్యాబ్ సంస్థలో ఇతనికి భాగస్వామ్యం ఉందని ఔష ధ నియంత్రణ సంస్థ నిర్ధారణ చేసింది.దీంతో తెలంగాణ విశ్వవిద్యాల యం లో ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ చట్ట వ్యతిరేక వ్యాపారం చేస్తూ పట్టు బడిన శ్రీనివాస్‌పై చర్యలు తీసుకునేందుకు వర్సిటీ అధికారులు సిద్ధమయ్యారు. ఇందుకోసం ఉన్నతాధికారులకు ఇప్పటికే సమాచారాన్ని అందజేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ధర్పల్లి, ఏప్రిల్ 3: జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చెలిమెల నర్స య్య కుటుంబాన్ని బుధవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి పరామర్శించారు. నర్సయ్య తల్లి ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్, పుప్పాల సుభాష్, చెలిమెల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

టీయూలో రాష్ట్రీయ కళామంచ్ సింగిండి పోస్టర్ల ఆవిష్కరణ

డిచ్‌పల్లి, ఏప్రిల్ 3: తెలంగాణ యూనివర్సిటీలో ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్రీయ కళామంచ్ సింగిండి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏబీ వీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు శివా కోరారు. బుధవారం టీయూలో వర్సిటీ కళాశాల వద్ద వాల్ పోస్టర్ ల కార్యక్రమాన్ని ఆయన నిర్వహించి మాట్లాడారు. ఉస్మానియ వర్సిటీలో ఏప్రిల్ 20,21 తేదిల్లో సంస్కృతిక పోటీలను సింగిడి పేరుతో నిర్వహిస్తున్నమని ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ కళాను ప్రపంచానికి పరిచయం చేసేందుకు దోహదం చేస్తుందన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సునీల్, కార్యవర్గ సభ్యులు నాగరాజు, అమృత్ పావని, పాల్గొన్నారు.

టీయూ సమస్యలను పరిష్కరించాలని సీఎంను కలిసి ఎన్ఎస్‌యూ అధ్యక్షుడు శ్రీశైలం

డిచ్‌పల్లి, ఏప్రిల్ 3:సీఎం రేవంత్‌రెడ్డిని బుధ వారం ఎన్ఎస్ యూఐ వర్సిటీ అధ్యక్షుడు శ్రీశైలంను కలిసి తెలంగాణ విశ్వవిద్యాల యం సమస్య లను వివరించడం జరిగిందని శ్రీశైలం ఒకప్రకటనలో తెలిపారు. వర్సిటీ పై ప్రత్యేక శ్రద్ధతో నిధులు కేటాయించాలని గత పదేళ్ల కాలంలో బీఆర్ ఎస్ ప్రభుత్వం వర్సిటీని పట్టించుకోక సర్వనాశనం చేసి పేద విద్యార్థులకు విద్యానుదూరం చేసిందని సీఎంకువివరించారు. వర్సిటీలో పనిచే స్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది క్రమబద్ధీకరణ గురించిసీఎంకు తెలిపానని వర్సిటీపాలక మండలి, నూతనరిజిస్ట్రార్ వీసీల నియామకం పారదర్శకంగా జరిపేల చూడాలని సీఎం ను కోరారు.ఇందుకు సీఎంకుసానుకులత వ్యక్త పరిచారని శ్రీశైలం తెలిపారు.

కారేగాంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

కోటగిరి,ఏప్రిల్3: పొతంగల్ మండలంలోని కారేగాం ప్రాథమిక పాఠశాలలో బుధవారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ఆటపాటలు ప్రతి ఒక్కరికి ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో నాగనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. మండలంలో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పని చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం,గంగాధర్, ఆయా పాఠశాలల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఏఈపై బదిలీవేటు

సుభాష్‌నగర్, ఏప్రిల్ 3:సోషల్ మీడియాలో ఓ పార్టీకి ప్రచారం చేస్తున్నారన్న ఫిర్యాదుపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు ఏఈని బదిలీ చేశారు. నిజామాబాద్ జిల్లా వేల్పూర్ ఏఈగా పనిచేస్తున్న యశ్వంత్‌రావుపై ఓ పార్టీకి ప్రచారం చేస్తున్నారని సీవిజిల్ యాప్‌లో ఫిర్యాదు రావడంతో యశ్వంత్‌రావును బదిలీ చేశారు. వేల్పూర్ ఏఈగా ఉన్న యశ్వంత్‌రావును నిర్మల్ జిల్లాకు బదిలీ చేశారు. ఈ బదిలీ ఆర్మూర్ డివిజన్ పరిధిలో సంచలనంగా మారింది. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులే ఓ పార్టీకి వత్తాసుపలుకుతూ మెస్సేజ్ చేయడంతో ఆ మెస్సేజ్‌ను ఏఈ ఫార్వర్డ్ చేశారని సమాచారం. ఉన్నతాధికారులపై చర్యలు లేకుండా కేవలం ఏఈపై చర్యలు తీసుకోవడంతో విమర్శలు వెలువెత్తుతున్నాయి.

గత సంవత్సర వేలమే ఖరారు

నవీపేట,ఏప్రిల్3: నవీపేట గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి శుక్రవారం జరిగే వారంతపు సంత, శనివారం జరిగే మేకల సంతలకు సంబంధించి ఇటీవల వేలంపాట నిర్వహించగా అప్‌సెట్ ధర రాకపోవడంతో గత సంవత్సరంకు సంబంధించిన వేలంపాటను ఉన్నతాధికారులు ఖరారు చేయడం జరిగిందని ఎంపీవో రామకృష్ణ తెలిపారు. గత సంవత్సరం వారంతపు సంత 15లక్షలు, మేకల సంత 55.16లక్షలు పలికింది. ఈ సంవత్సరం సంతలకు సంబంధించి మూడుసార్లు వేలంపాట నిర్వహించినప్పటికీ అప్‌సెట్ ధర రాకపోవడంతో ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తిరిగి వేలంపాట నిర్వహించడం సాధ్యం కాదని రాబోయే 10వారాలకు సంబంధించి వారంతపు సంత, మేకల సంతలకు గత సంవత్సరం ప్రతి వారం ఎంత మొత్తంలో కిస్తీలు వసూలు చేశారో అదే మొత్తంలో ప్రస్తుతం కూడా వసూలు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించినట్లు ఎంపీవో పేర్కొన్నారు.

టీయూలో గ్రూప్ 1 ప్రిలిమ్స్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి :రిజిస్ట్రార్ యాదగిరి

డిచ్‌పల్లి,ఏప్రిల్ 3: తెలంగాణ విశ్వవిద్యాలయంలో పోటీ పరీక్షల విభాగం డైరెక్టర్ రమణచారి ఆధ్వర్యంలో గ్రూప్-1 పరీక్షలకు బుధవారం తరగతులను ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ప్రొ.యాదగిరి మాట్లాడుతూ.. వైస్ చాన్స్‌లర్ బుర్ర వెంకటేశం (ఐఏఎస్) రాష్ట్ర స్థాయిలోని ప్రసిద్ధ కోచింగ్ సెంటర్ నుంచి నిష్ణాతులైన అధ్యాపకులను ఆహ్వానించి విదార్థిని, విద్యార్థులకు తరగతులు నిర్వహించాలని లైబ్రెరిలో పుస్తకాలు అందుబాటులో ఉంచాలని సూచించారని రిజిస్ట్రార్ తెలిపారు.ప్రిన్సిపాల్ ఆరతి మాట్లాడుతూ.. సమయం వృథా చేయకుండా పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని ఆమె సూచిం చారు. డేవిడ్ రాజు మాట్లాడుతూ... ఇండియన్ పాలిటి గురించి మాట్లా డుతు భారత రాజకీయలపై సమాగ్రమైన అవగహన కల్పించారు. నేటినుంచి విద్యార్థులు శిక్షణ తరగతులకు హాజరు కావలని కాంపిటెటివ్ సెల్ డైరెక్టర్ రమణ చారి అన్నారు.


దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

బీర్కూర్, ఏప్రిల్ 3: మండల కేంద్రంలో బుధవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 97వ జయంతి వేడుకలను కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీర్కూర్ కురుమ సంఘం కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లిలో..


.. నివాళ్లు అర్పిస్తున్న కురుమ సంఘం సభ్యులు

రామారెడ్డి: మండలంలోని గొల్లపల్లి గ్రామంలో కురుమసంఘం ఆధ్వర్యంలో బుధవారం దొడ్డి కొమురయ్య 97వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం అధ్యక్షుడు పాలమలేష్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధపోరాటం ప్రారంభమవడానికి, ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమురయ్య అమరత్వమే ప్రధాన కారణమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు శివరాజు, బీరయ్య, నరేష్, రెడ్డి మల్లేష్, సుమన్, నాగరాజు, మహేష్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

'సింగిడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి'


పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న ఏబీవీపీ నాయకులు

కామారెడ్డిటౌన్, ఏప్రిల్3: రాష్ట్రీయ కళామంచ్ సింగిడి పేరుతో నిర్వహించనున్న విద్యార్థి సాంస్కృతిక పోటీలను ఈ సంవత్సరం ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఈనెల 20, 21 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఏబీవీపీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బుధవారం అందుకు సంబంధించిన పోస్టర్లను ప్రభుత్వ డిగ్రీకళాశాల వద్ద ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ చరణ్, ఖలీల్, ప్రత్యూష, రాకేష్, అల్తాఫ్ పాల్గొన్నారు.

పోలింగ్ నిర్వహణపై అధికారులకు శిక్షణ

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 3: లోక్‌సభ ఎన్నికల నిర్వహణపై పోలింగ్ అధికారులకు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు బుధవారం శిక్షణనిచ్చారు. ఎల్లారెడ్డి మోడల్ డిగ్రీ కళాశాలలో ఈవీఎం, వీవీ ప్యాట్లపై పోలింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు వివరించారు. కార్యక్రమంలో ఆర్డీవో మన్నె ప్రభాకర్, తహసీల్దార్ మహేందర్, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

చిన్నారులకు అన్నప్రాసన

బీర్కూర్, ఏప్రిల్3: మండలంలోని దామరంచ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుమలత చిన్నారులకు ప్రత్యేకంగా తయారుచేసిన ఆహారాన్ని తినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 25 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయని, అన్ని కేంద్రాలకు కొత్త వేయింగ్ మిషన్లు అందజేశామన్నారు. చిన్నారుల బరువుతోపాటు ఎత్తును కొలిచేందుకు నాలుగు యంత్ర పరికరాలు వచ్చాయని, ఈ మేరకు అన్ని కేంద్రాలకు అందజేశామన్నారు. టీచర్లు పిల్లలు, గర్భిణుల బరువులు, ఈ మిషన్ల ద్వారా లెక్కించి రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అన్న ప్రాసన చేయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.


దామరంచలో చిన్నారులకు అన్న ప్రాసన చేయిస్తున్న దృశ్యం

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు


రాజంపేటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు


పెద్దకొడప్‌గల్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్

రాజంపేట, ఏప్రిల్ 3: దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్ముకోవాలని సీఈవో వెంకటేష్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డీడీ శ్రీనివాస్, మానిటరింగ్ అధికారి మమత, ఏఈవో శ్రీకాంత్, రైతులు స్వామి, నరసింహులు, షాదులు, సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్: పెద్దకొడప్‌గల్ సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల తహసీల్దార్ దశరథం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దశరథం మాట్లాడుతూ రైతుల ప్రయోజనం కోసమే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని అన్నారు. రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, రైతన్నలు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్ముకోకుండా కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం అమ్ముకోవాలని సూచించారు. అనంతరం సహకార సంఘం కార్యదర్శి సందీప్ మాట్లాడుతూ సహకార సంఘం పరిధిలో రైతుల సౌకర్యార్థం పెద్ద కొడప్‌గల్, పోచారం, కాస్లాబాద్, అంజనీ, చిన్న తక్కడ్‌పల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. వరి ఏ గ్రేడు రకానికి క్వింటా ధర రూ.2203, బి గ్రేడ్ రకానికి రూ.2183 చెల్లించడం జరుగుతుందని, రైతన్నలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది సంజీవ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు నాగిరెడ్డిపేట వైస్ ఎంపీపీపై అవిశ్వాస పరీక్ష

నాగిరెడ్డిపేట, ఏప్రిల్3: నాగిరెడ్డిపేట మండల ప్రజాపరిషత్ వైస్ ఎంపీపీ దివిటి రాజ్‌దాస్‌పై గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు అవిశ్వాస బలపరీక్ష నిర్వహిస్తున్నట్లు ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజాపరిషత్ వైస్‌ఎంపీపీగా ఎన్నికైన దివిటి రాజ్‌దాస్ సుమారు నాలుగున్నరేళ్లుగా ఇన్‌చార్జి ఎంపీపీగా కొనసాగుతున్నారు. గతేడాది 2023 జూలై 7న నాగిరెడ్డిపేట మండలంలోని బీఆర్‌ఎస్‌కు చెందిన 8మంది ఎంపీటీసీలు, వైస్‌ఎంపీపీ రాజ్‌దాస్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అప్పట్లో వైస్‌ఎంపీపీ రాజ్‌దాస్ తనపై ఎంపీటీసీలు పెట్టిన అవిశ్వాస తీర్మానంపై హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు స్టే విధించడంతో బలపరీక్ష ప్రక్రియ నిలిచిపోయింది. ఇటీవల హైకోర్టు స్టే ఎత్తివేయడంతో నాగిరెడ్డిపేట వైస్‌ఎంపీపీ రాజ్‌దాస్‌పై అవిశ్వాస బలపరీక్షను గురువారం నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో ప్రభాకర్ తెలిపారు. మండలంలో 10ఎంపీటీసీ స్థానాలకు గాను ధర్మారెడ్డి, ఎంపీటీసీ కృష్ణవేణి అనారోగ్యం కారణంగా మృతిచెందారు. ప్రస్తుతం 9మంది ఎంపీటీసీలు ఉండగా, తొమ్మిది మంది ఎంపీటీసీల్లో వైస్‌ఎంపీపీ రాజ్‌దాస్ టీడీపీకి చెందినవారు. మిగతా 8మంది ఎంపీటీసీలు బీఆర్‌ఎస్‌కు చెందినవారు. వారం క్రితమే ఇద్దరు బీఆర్‌ఎస్ ఎంపీటీసీలు, బొల్లారం ఎంపీటీసీ ఓరా లావణ్య, మెల్లకుంట తండా, ఎంపీటీసీ రామవత్ సుజాత బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. దీంతో మండలంలో బీఆర్‌ఎస్‌కు చెందిన ఎంపీటీసీల సంఖ్య ఆరుకు చేరింది. ఈనేపథ్యంలో వైస్‌ఎంపీపీపై అవిశ్వాసం పెట్టనున్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● అదనపు కలెక్టర్ చంద్రమోహన్


పెద్దమల్లారెడ్డిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

భిక్కనూరు, ఏప్రిల్ 3: ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. బుధవారం భిక్కనూరు మం డలంలోని పెద్దమల్లారెడ్డి విండో ఆవరణలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి పంచిన దానాన్ని దళారుల చేతుల్లో పెట్టి మోసపోవద్దన్నారు. రైతులు తేమ శాతం 17ఉండేలా చూడాలని, క్వింటాలుకు ఏ గ్రేడ్ రకానికి రూ.2203, బీ గ్రేడ్ రకానికి రూ.2183 మద్దతు ధర చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌వో మల్లికార్జున్ బాబు, డీఎం నిత్యానందం, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ కిష్టయ్య, క్లస్టర్ అధికారి రమేష్, విండో సీఈవో మోహన్‌గౌడ్, మానిటరింగ్ అధికారి సురేష్, ఏఈవో రవి, తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్: మండలంలోని మాగి, మంగ్లూర్, జుక్కల్ మండలంలోని ఖండెబల్లూర్ గ్రామాలలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. మానిటరింగ్ అధికారి రాజు, బేగరి రాజు, దస్తయ్య, లింగాగౌడ్, కృష్ణమూర్తి, దశరత్‌లు మంగ్లూర్‌లో ప్రారంభించగా, మాగిలో మాజీ సర్పంచ్ అంజయ్య, రాజం సాయిలు, మల్లూర్ గ్రామంలో సీఈవో బాబు రావును ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందన్నారు. క్వింటాల్‌కు రూ. 2205 మద్దతు ధరను కల్పిస్తున్నారని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఛత్రపతి శివాజీకి ఘన నివాళులు

దోమకొండ, ఏప్రిల్ 3: మండల కేంద్రంలో బుధవారం ఛత్రపతి శివాజీ వర్ధంతిని శివాజీ ఫౌండేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసినివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. కార్యక్రమంలో శివాజీ ఫౌండేషన్ అధ్యక్షుడు నేతుల హరీష్, కంది మనోజ్ కుమార్ చారి, కన్న వంశీ నేతుల రంజిత్, అరుణ్, సచిన్‌గౌడ్, భాస్కర్ పాల్గొన్నారు.

నవోదయకు విద్యార్థుల ఎంపిక

మద్నూర్, ఏప్రిల్ 3: ఇటీవల జవహర్ నవోదయ విద్యాలయం వారు ఫలితాలను వెల్లడించడంతో మండలంలోని మూడు పాఠశాలల నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు ఆయా పాఠ శాలల ఉపాధ్యాయులు తెలిపారు. మండల కేంద్రంలోని కార్మెల్ పాఠ శాల నుంచి మయాంక్, న్యూ ఆదర్శ పాఠశాల నుంచి మల్లికార్జున్, వాసవి విద్యానికేతన్ నుంచి మధు ఎంపికైనట్లు ప్రిన్సిపాళ్లు వెల్లడించారు.

పంటల పరిశీలన

బీర్కూర్, ఏప్రిల్ 3: బీర్కూర్ శివారులోని పంటనష్టం వాటిల్లిన పంటలను మండల వ్యవసాయశాఖ అధికారిణి కమల పరిశీలించారు. బీర్కూర్‌కు చెందిన సుమారు 300 మంది రైతులు మండల కేంద్రంలోని గ్రో మోర్ షాపులో విత్తనాలు కొనుగోలు చేసి వరి పంటలు పండించారు. ప్రస్తుతం వరి కోతలు సాగుతున్నాయి. ఇదిలా ఉండగా గ్రోమోర్‌లో విత్తనాలు కొనుగోలు చేసి పండించిన పంటలు మాత్రం కోతకు రాలేదు. 120రోజులు గడిచినా పంటకోతకు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనికి తోడు వరి పంట కంకి రూపంలో పొల్లుపోయింది. గ్రోమోర్‌షాపు వారు నకిలీ విత్తనాలు అంటగట్టారని రైతులు ఆరోపించారు. ఈ మేరకు పంటలను పరిశీలించి ధాన్యం శాంపిళ్లను ఏవో సేకరించారు. శాంపిళ్లను ఉన్నతాధికారులకు పంపిస్తున్నామని తదుపరి చర్యలు తీసుకుంటామని ఏవో కమల తెలిపారు.

కాంగ్రెస్ అధికార ప్రతినిధుల నియామకం

కామారెడ్డి టౌన్, ఏప్రిల్ 3: జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధులుగా పలువురిని నియమించినట్లు డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాన్సువాడ పాత బాలకృష్ణ, జుక్కల్ నియోజకవర్గం ప్రచార విభాగం ప్రతినిధిగా పిట్లంకు చెందిన బొడ్ల బాలరాజును నియమించినట్లు తెలిపారు.

వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి

మద్నూర్, ఏప్రిల్ 3: ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతలు, వేడి గాలుల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డోంగ్లీ మండల పీహెచ్‌సీ వైద్యురాలు శ్రీలేఖ అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ఉండేలా మూడు మాసాలు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ముదురుతున్న ఎండలకారణంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశామని తెలిపారు. డోంగ్లీ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అన్ని సబ్ సెంటర్లలో, గ్రామాలలో అవసరమైన ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, ఐవీ ఫ్లూడ్స్ కావాల్సిన మందులు సిద్ధం చేసినట్లు తెలిపారు. వడదెబ్బ గురించి ప్రజలను చైతన్యం చేయడానికి అంగన్‌వాడీ, ఆశ వర్కర్ల ద్వారా కరపత్రాలను పంచనున్నట్లు తెలిపారు. చిన్నారుల విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. తల తిరుగడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలన్నారు.

రేషన్ దుకాణాల తనిఖీ

నిజాంసాగర్, మార్చి 3: మండలంలోని అచ్చంపేట, నిజాంసాగర్, మాగి తదితర గ్రామాల్లో బుధవారం రేషన్ దుకాణాలను ఆర్‌ఐ అంజయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు సమయాను సారం రేషన్ దుకాణాలను తెరచి ఉంచాలని, దుకాణాలలో బియ్యం సరఫరా తీరు, ఆయా గ్రామాల వారీగా రేషన్ కార్డుల సంఖ్య తదితర వివరాలను డీలర్లను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు ఇబ్బందులు కలుగకుండా రేషన్ సరుకులు పూర్తయ్యేంత వరకు దుకాణాలను తెరచి ఉంచాలన్నారు. ఆయన వెంట డీలర్లు దేవేందర్ రెడ్డి, తయ్యాబ్, శేఖర్, తదితరులున్నారు.

ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

లింగంపేట, ఏప్రిల్, 3: తెలంగాణ సాయుధపోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కురుమ సంఘం అధ్యక్షుడు భైరయ్య మాట్లాడుతూ.. తెలంగాణలో భూస్వామ్య పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని ఆయన తెలిపారు. స్థానిక కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి పలువురు ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు బుర్ర నారాగౌడ్, కౌడ రవి, నయీం, దేవేందర్, ఎల్లమయ్యలతో పాటు నాయకులు ఉన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

నిజాంసాగర్, ఏప్రిల్3: మండలంలోని నర్సింగ్‌రావుపల్లి శివారు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. నర్సింగ్‌రావుపల్లికి చెందిన సాయిలు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. కేసునమోదు చేసి, ట్రాక్టర్‌ను సీజ్‌చేసినట్లు వివరించారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


పోలీసులు పట్టుకున్న ట్రాక్టర్


సమావేశంలో మాట్లాడుతున్న కార్యదర్శి అజయ్

'నూతన విద్యా విధానాన్ని రద్దు చేయండి'

పెద్దకొడప్‌గల్, ఏప్రిల్3: కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విద్యా విధానం 2020 రద్దు చేయాలని కామారెడ్డి జిల్లా ఎస్‌ఎఫ్‌ఐ కార్యదర్శి అజయ్ డిమాండ్ చేశారు. బుధవారం జుక్కల్ మండల కేంద్రంలో నిర్వహించిన భారత విద్యార్థి ఫెడరేషన్ జుక్కల్ డివిజన్ 2వ మహాసభలలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం విద్యారంగంపై కుట్రలు చేస్తోందని, దీన్ని అడ్డుకోవాలంటే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో విద్యార్థులు బీజేపీకి వ్యతిరేకంగా పనిచేయాలని సూచించారు. కేంద్రప్రభుత్వం విద్యను ప్రయివేటీకరణ చేసే ఆలోచన మానుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజురియంబర్స్‌మెంట్ ఇవ్వడంతో పాటు విద్యార్థులకు శాస్త్రీయ విద్యాబోధన అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జుక్కల్ డివిజన్ అధ్యక్షుడు షేక్‌జునేద్, కార్యదర్శి గడ్డపవార్ సాగర్, తదితరులున్నారు.

లైంగిక దాడికి యత్నించిన వ్యక్తికి జైలు

కామారెడ్డిటౌన్, ఏప్రిల్ 4: చిన్నారిపై లైంగిక దాడికి యత్నించిన వ్యక్తికి కోర్టు మూడేళ్ల జైలు శిక్ష విధించినట్లు సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. 2022 సంవత్సరంలో రామారెడ్డి మండలానికి చెందిన 55ఏళ్ల పూసల కనకయ్య ఓ చిన్నారిపై లైంగిక దాడి యత్నించగా.. అతడిపై ఫోక్సో కేసు నమోదు చేసి విచారణ కొనసాగిందన్నారు. ఈకేసులో ఆయనకు ఫోక్సోకోర్టు జడ్జి లాల్‌సింగ్ శ్రీనివాస్ నాయక్ మూడేళ్ల జైలు శిక్ష విధించినట్లు సీఐ వెల్లడించారు. ఈ కేసులో పీపీ శేషు, విచారణ అధికారి నరేష్, కోర్టుడ్యూటీ ఆఫీసర్ ఎస్.విజయ్‌లను ఎస్పీ అభినందించినట్లు సీఐ తెలిపారు.

పోగొట్టుకున్న ఫోన్ అందజేత


మొబైల్‌ను అందజేస్తున్న ఎస్సై

దోమకొండ, ఏప్రిల్ 3: పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను బాధితుడికి అందజేసినట్లు ఎస్సై గణేష్ బుధవారం తెలిపారు. మాందాపూర్ గ్రామానికి చెందిన కమ్మరి హరీశ్ రెడ్మి9 ఫోన్‌ను 11 అక్టోబరు 2023న పోగొట్టుకున్నట్లు ఫిర్యాదు అందిందని, ఫోర్ రికవరీ చేసి దోమకొండ పీఎస్‌లో అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ సాధించాలి

● ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 3: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిని ఎల్లారెడ్డి నియోజకవర్గంలో నుంచి అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కృషి చేయాలని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అన్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గ్రామంలో గడప గడపకు తెలియజేయాలని అన్నారు. పార్టీ కోసం పని చేసిన వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ప్రతి కార్యకర్త పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి బూత్ నుంచి మెజారిటీ సాధించాలని అందుకు కార్యకర్తల కృషి ఎంతో అవసరమని జెండా మోసిన కార్యకర్తలకు భవిష్యత్తులో మంచి పదవులు పొందుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

ముగిసిన ఆలయ బ్రహ్మోత్సవాలు

భిక్కనూరు, ఏప్రిల్ 3: మండలకేంద్రంలోని సిద్ధరామేశ్వర ఆలయ బ్రహ్మోవాలు బుధవారం ముగిశాయి. చివరిరోజు ఉదయం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాకబలి, క్షేత్రపాలకబలి, పూర్ణహుతి కార్యక్రమాలను వేదబ్రహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించిన అనంతనం సాయంత్రం శ్రీ సిద్ధగిరి సమాధి వద్దకు పల్లకి సేవతో ఊరే గింపుగావెళ్లి తిరిగిఆలయానికి చేరుకోవడంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి.

జిల్లాలో భగ్గుమంటున్న ఎండలు

● బిచ్కుందలో, ఎల్పుగొండ 41.7 డిగ్రీల ఉష్ణోగ్రతల నమోదు

కామారెడ్డిటౌన్, ఏప్రిల్ 3: జిల్లా వ్యాప్తంగా ఎండలు భగ్గుమంటున్నాయి. బుధవారం 11 గ్రామాల పరిధిలో 40కి పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో ఆ గ్రామాలను వాతావరణ శాఖ ఆరెంజ్ జోన్‌లో ప్రకటించింది. బిచ్కుంద, ఎల్పుగొండలో గరిష్ఠంగా 41.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, మేనుర్ 41.0, సర్వపూర్ 40.9, బోమ్మన్ దేవాయిపల్లి 40.5,ముక్దంపూర్ 40.4,రామారెడ్డి 40.4, హసన్‌పల్లి 40.4, జుక్కల్ 40.2, దోమకొండ 40.1, పెద్దకొడప్‌గల్ 40.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. ఆయా మండలాల్లో 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండడంతో పాటు చిన్నారులు, వృద్ధులు బయటకు వెళ్లకుండా ఉండేలా చూసుకోవాలని అవసరమైతేనే బయటకు వెళ్లాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు.

పొలాల్లోకి వెళ్లకుండా సోలార్ కంచె

సదాశివనగర్, ఏప్రిల్ 3: పంట పొలాల్లోకి వెళ్లకుండా సోలార్ కంచెను వేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. సామర్ల జనార్దన్‌రెడ్డి అనే రైతుకు మూడు ఎకరాల 27 గుంటల భూమి ఉండగా ఆ పొలాల్లోకి వెళ్లకుండా చుట్టూ కంచె వేశారని తెలిపారు. ఏడు సంవత్సరాలుగా జిల్లా కార్యాలయాల చుట్టూ తిరిగినా ఎలాంటి పరిష్కారం చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి సారించి రైతులకు తగిన న్యాయం చేయాలని కోరుతున్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్	- రజాకార్, ఆడు జీవితం
శాంతి	- ప్రేమలు
ప్రియా 70	- గాడ్జిల్లా ఎక్స్ కింగ్, ది న్యూ ఎంపైర్
ప్రియా 35	- ఓ భీం బూష్

బాన్సువాడ

మహేశ్వరి	- టిల్లు స్వేర్
వెంకటేశ్వర	- గోట్‌లైఫ్

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	110	190	210
వెన్‌కాబ్(కిలో)	:	120	200	220

